క్లుప్తంగా

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

పిఠాపురం: విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని, ఏకాగ్రత కోసం ధ్యానం చేయాలని కొప్పవరం ప్రణవ ఆశ్రమం మాతాజీ సుమిత్రానంద సరస్వతి విద్యార్థులకు సూచించారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు ఆదర్శ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆమె హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు సమాజంలో ఏ విధంగా మెలగాలో వివరించారు. ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడిని జయించి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, కరస్పాండెంట్ అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, ప్రిన్సిపల్ వైవీఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పిఠాపురం: ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలు వాటి వినియోగంపై వైద్య సిబ్బంది గురువారం గొల్లప్రోలు మండలం తాటిపర్తి ఎంపీపీ స్కూలులో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం వీక్లీ ఐరన్ పోలిక్ సప్లిమెంట్ డే కావడంతో విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చేతులు శుభ్రం చేసుకోవడం, ఆరోగ్యకరమైన వాతావరణం తదితర విషయాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ అహ్మద్‌బాషా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఆదాయ వనరులపై దృష్టి సారించాలి



పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ అన్నామణి

సామర్లకోట: మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఆదాయ వనరులపై దృష్టి సారించాలని కాకినాడ డివిజన్ డీఎల్‌పీఓ అన్నామణి అన్నారు. గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పంచాయతీ పన్నులతో పాటు ఇతర ఆదాయాలపై దృష్టి సారించాలన్నారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను సక్రమంగా తయారు చేయాలన్నారు. కోర్టు కేసులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈఓ పీఆర్డీ కర్రి హరికృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

కొత్తపల్లి: స్థానిక రవీంద్రపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, గంపల ఈశ్వరరావు, సానా కృష్ణ, రాపర్తి సూరిబాబు, రావు అక్షయ్ పాల్గొన్నారు.

పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



చీడిగలో పొజిషన్ పట్టాలతో లబ్ధిదారులు

కాకినాడ రూరల్: మండలంలోని చీడిగ గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవింద మాంబ అమ్మ వారి ఆలయ నిర్మాణానికి విశ్వకర్మ కార్పెంటర్ సంక్షేమ సేవా సంఘం, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ కార్యదర్శి అరిపిరాల నాగు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ పాల్గొని కొబ్బరి కాయ కొట్టి పూజలో నిర్వహించారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టరు లింగం రవి, పెదపాటి వీరబాబు, విశ్వకర్మ కార్పెంటర్ సంక్షేమ సేవా సంఘం ప్రెసిడెంట్ చిట్టిమొజ్జి శ్రీనివాస్, చీడిగ వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి గణేష్, హితకారిణి కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ, జేసీఎస్ మండల కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పొజిషన్ పట్టాల పంపిణీ

చీడిగలోని పేదలకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ గురువారం పొజిషన్ పట్టాలను సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు కొప్పిశెట్టి గణేష్, మండల జేసీఎస్ కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు, హితకారిణి కార్పొరేషన్ డైరెక్టర్ దూనబోయిన అరుణ, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదికి పదే లక్ష్యం

- టెన్త్ పరీక్షల్లో విజయానికి కట్టుదిట్టమైన శిక్షణ
- పటిష్ట ప్రణాళిక రూపొందించిన విద్యా శాఖ
- సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి



స్టడీ అవర్‌లో ఉపాధ్యాయుల సహాయంతో పునశ్చరణ చేస్తున్న విద్యార్థులు

పిఠాపురం: త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రత్యేక తరగతుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లా ప్రథమ స్థానం సాధించడమే ధ్యేయంగా విద్యాశాఖ ప్రణాళికలను రూపొందించి, ఆ మేరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కానుండగా, అప్పటి వరకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు కొనసాగుతాయి. ఈ ఏడాది ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన కల్పించేలా శిక్షణ ఇస్తున్నారు. నిత్యం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, రోజుకో సబ్జెక్టుపై విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు.

నియోజకవర్గంలో విద్యార్థుల వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పిఠాపురం, టౌన్, మండలం	14	1,034
గొల్లప్రోలు నగర పంచాయతీ, మండలం	07	751
కొత్తపల్లి మండలం	11	881
మొత్తం	32	2,666

సౌకర్యాల కల్పనపై దృష్టి

పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. విద్యార్థులకు తగినట్టుగా సౌకర్యాలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో, ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో సౌకర్యాల్లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవ్వగా, ఆ పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోను మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు, ఫర్నిచర్ తగినంతగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మానసికంగా విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి, ఇంటి వద్ద తమ పిల్లలకు మానసిక ధైర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ప్రధానోపాధ్యాయులను నియమించారు. 10కి పది జీపీఏ సాధించే దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరీక్షలంటే భయం లేకుండా, విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తక్కువగా ఉండడంతో, ఈ ఏడాది ఎక్కువ మంది పదికి పది జీపీఏ సాధించేలా శిక్షణ ఇస్తున్నారు.

చదివింది ఒంటబట్టేలా..



ప్రతి రోజు సాయంత్రం ప్రశాంత వాతావరణంలో ఆరు బయట చదివిస్తున్నారు. చదివిన ప్రతి విషయం పరీక్షలో రాయగలిగేలా శిక్షణ ఇస్తున్నారు. చదవడంతో పాటు అర్థం చేసుకునేలా చెబుతుండడంతో, ప్రతి విషయం ఒంటబడుతోంది. దీంతో పరీక్షల్లో ఏది ఇచ్చినా రాయగలమనే ధీమా వచ్చింది.

– మొగలి ఎస్తేరురాణి, విద్యార్థిని, గొల్లప్రోలు బాలికోన్నత పాఠశాల

పరీక్షలంటే భయం పోయింది



పదో తరగతి పరీక్షలంటేనే భయం వేసేది. అలాంటి భయం లేకుండా పరీక్షలు ఎలా రాయాలో వివరిస్తున్నారు. చదివింది అర్థం చేసుకోవడం ద్వారా, పరీక్షల్లో భయం లేకుండా రాసే విధంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక తరగతుల వల్ల బాగా చదవగలుగుతున్నాం. ప్రత్యేక తరగతుల్లో ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు చదివిస్తున్నారు. ఇవి పరీక్షల్లో బాగా ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

– అనిశెట్టి లక్ష్మీశరణ్య, విద్యార్థిని, గొల్లప్రోలు బాలికోన్నత పాఠశాల

మంచి ఫలితాలే లక్ష్యంగా..



పదో తరగతి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఇప్పటికే మంచి ఫలితాలు వచ్చేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ప్రత్యేక తరగతుల ద్వారా వెనుకబడిన విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి పాఠశాలలోను ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రతిరోజు అదనంగా ఒక గంట ప్రత్యేక తర్ఫీదు ఇచ్చే ఏర్పాట్లు చేశాం. ఇక పరీక్షలు దగ్గర పడుతున్నందున వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి, వారిలో మనోధైర్యం నింపడానికి, వారి సామర్థ్యం పెంపొందించడానికి అన్ని చర్యలు చేపట్టాం. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి గ్రేడులుగా విభజించి, వారికి తగిన మానసిక తర్ఫీదును ఇస్తున్నాం.

– ఎస్ వెంకటేశ్వరరావు, విద్యాశాఖాధికారి, గొల్లప్రోలు

ప్రత్యేక తరగతుల వల్ల ప్రయోజనం



గతేడాది ప్రత్యేక తరగతుల వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. దీంతో ఈ ఏడాది ప్రత్యేక తరగతులను మరింత పటిష్ఠంగా నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడంతో పాటు, వాటిని చదివించి అర్థం కాకపోతే మళ్లీ వివరిస్తున్నాం. దీంతో విద్యార్థులు సబ్జెక్టులపై మంచి పట్టు సాధిస్తున్నారు. దీనివల్ల వారికి మనో ధైర్యం కలుగుతోంది. పరీక్షలు సమర్థంగా రాసేలా సిద్ధం చేస్తున్నాం.

– సీహెచ్ సూర్యప్రకాశరెడ్డి, హెచ్ఎం, గొల్లప్రోలు బాలికోన్నత పాఠశాల

8న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

సామర్లకోట: మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం 8వ తేది ఉదయం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జె.రామారావు గురువారం తెలిపారు. కౌన్సిల్‌లో మొదటి కో ఆప్షన్ సభ్యుని ఖాళీని భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయగా కేవలం ఒక నామినేషన్ మాత్రమే వచ్చిందని, దానిపై చర్చించడానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం ఉన్న వారి నుంచి దరఖాస్తులు కోరగా మన్యం చంద్రరావు మాత్రమే దరఖాస్తు చేశారని తెలిపారు. 1995 నుంచి 2010 వరకు, మళ్లీ 2014–19 కాలంలో ఆయన కౌన్సిలర్‌గా పనిచేశారని, అందువల్ల ఆయనను కోఆప్షన్ సభ్యునిగా ఎంపిక చేయాలని నిర్ణయించి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత కో ఆప్షన్ సభ్యుడైన దవులూరి సుబ్బారావు ఇటీవల రాజీనామా చేశారని, టీడీపీకి చెందని చంద్రరావు ఇటీవల వైఎస్సార్ సీపీలో చేరడంతో ఆయనను కో ఆప్షన్ సభ్యునిగా ఎన్నుకోవాలని దవులూరి దొరబాబు నిర్ణయించారని తెలిపారు.

ఉపాధి శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

సామర్లకోట: స్థానిక సీబీఎం సెంటర్‌లో ఉన్న నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇస్తున్నట్టు సెంటర్ కో ఆర్డినేటర్ ఆర్ఎన్ఎస్ఎస్ శివ, సెంటర్ ఇన్‌చార్జి ఎస్.తాతారావు తెలిపారు. 8వ తరగతి నుంచి డిగ్రీ, డిప్లమో, ఐటీఐ అర్హత కలిగి 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉన్న వారు ఉపాధి శిక్షణకు అర్హులని చెప్పారు. మూడు నెలల పాటు నిర్వహించే ఉపాధి శిక్షణలో భాగంగా కంప్యూటర్ కోర్సు, ప్లంబింగ్ కోర్సులల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన తమ సంస్థలో ఇచ్చిన సర్టిఫికెట్లకు గుర్తింపు ఉంటుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్‌మెంట్ చూపనున్నట్టు వివరించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల పదో తేదీ లోపుగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 94407 56250, 96667 71726, 73864 06664 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సిద్ధం సభకు వెళ్లేవారికి ఏర్పాట్లు

సామర్లకోట: ఈనెల మూడో తేదీన దెందులూరులో జరిగే సిద్ధం సభకు తరలి వచ్చే వారికి సదుపాయాలు కల్పించే బాధ్యతను గృహ సారథులు తీసుకోవాలని కౌన్సిలర్లు నేతల హరిబాబు, వారా పాప సూచించారు. స్థానిక బలుసులపేట ఏడో సచివాలయంలో 12, 13 వార్డులకు చెందిన గృహసారథుల సమావేశంలో వారు పాల్గొన్నారు. నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు సూచనల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు కౌన్సిలర్లు తెలిపారు. సభకు వచ్చే వారిని తిరిగి క్షేమంగా వారి ఇళ్లకు చేర్చాలన్నారు.

26వ వార్డు కౌన్సిలర్ లలిత మృతి



సామర్లకోట: స్థానిక 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నక్కా లలిత (37) గురువారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఇటీవల ఇంటికి తిరిగివచ్చారు. ఆమె మృతి వార్త తెలుసుకుని వైఎస్సార్ సీపీ నియోజక వర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు, దవులూరి చారిటబుల్ ట్రస్టు అధినేత దవులూరి సుబ్బారావు, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, అధికార పక్ష కౌన్సిలర్లు, వైస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ అయోధ్య రామపురంలోని లలిత స్వగృహానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అంతిమ యాత్రలో వారు పాల్గొన్నారు. ఆమె మృతితో గురువారం 15వ వార్డులో నిర్వహించాల్సిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని రద్దు చేశారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గీత

ఎంపీ, నియోజకవర్గ కో ఆర్డినేటర్ వంగా గీత

కొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఈ నెల 3వ తేదీన ఏలూరులో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని పిఠాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్, ఎంపీ వంగా గీత అన్నారు. స్థానిక ముప్పారపు అచ్చియమ్మ కళ్యాణ మండపంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో లబ్ధి చేకూరింది అనుకుంటేనే తనకు ఓటు వేయాలని చెప్పిన నాయకుడు ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవన స్థితిగతులను మార్చేందుకు సీఎం జగనన్న చేస్తున్న ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఏలూరు సభకు పిఠాపురం నియోజకవర్గం నుంచి సుమారు 50 బస్సుల్లో వెళ్లాలన్నారు. కొత్తపల్లి మండలం నుంచి 12 బస్సులు తక్కువ కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టుబత్తిని సురేష్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, సైకాలజిస్ట్ వడిశెట్టి నారాయణరెడ్డి, ఎస్సీ ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, కొత్తపల్లి, నాగులాపల్లి, కొమరగిరి, ఎండపల్లి పీఏసీఎస్‌ల అధ్యక్షులు మారిశెట్టి సత్తిబాబు, అబ్బిరెడ్డి రాంచంద్రారెడ్డి, గుల్లపల్లి సత్యనారాయణ, గుండ్ర రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా ఆసరా



వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న కో–ఆర్డినేటర్ దొరబాబు తదితరులు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ దొరబాబు

పెద్దాపురం: వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు మరింత ఆర్థిక భరోసా ఇస్తోందని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం చెక్కుల పంపిణీలో భాగంగా గురువారం స్థానిక లూథరన్ హైస్కూల్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగిన సభలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్‌తో పాటు దొరబాబు మాట్లాడుతూ మహిళల ఆర్థిక భరోసాకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. మహిళా సాధికారితతో పాటు అన్ని రంగాల్లో మహిళలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తొలుత సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి స్వయం సహాయక సంఘాల సభ్యులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత ఆయా సంఘాలకు విడుదలైన సుమారు రూ.ఆరు కోట్ల చెక్కులను దొరబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మి, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, మెప్మా సీఎంఎం, కౌన్సిలర్లు విడదాసరి రాజా, ఆకుల కృష్ణ బాపూజీ పెంటకోట సత్తిబాబు, కో–ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ, గోకేడ అప్పారావు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెద్దాపురం ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ



ఎంపీడీఓ ఉషారాణికి స్వాగతం పలుకుతున్న సిబ్బంది

పెద్దాపురం: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.ఉషారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఎంపీడీఓగా పని చేసిన బి.అశోక్‌కుమార్ పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తిస్తున్న ఉషారాణి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టిన ఆమెకు కార్యాలయ పరిపాలనాధికారి సత్యనారాయణమూర్తి, ఈఓపీఆర్డీ రాజశేఖర్, జగన్నాథం, పంచాయతీ కార్యదర్శులు ఆమెకు స్వాగతం పలికారు.

సామర్లకోట ఎంపీడీఓగా శ్యామ్‌సుందర్..



ఎంపీడీఓ శ్యామ్‌సుందర్‌ను అభినందించిన ఈఓ పీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు

సామర్లకోట: సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా సామర్లకోట ఎంపీడీఓగా ఎస్‌డీ శ్యామ్‌సుందర్ నియమితులయ్యారు. ఆయన అనకాపల్లి జిల్లా చోడవరం నుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, పరిపాలనాధికారి మంగతాయారు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సారా బట్టీపై పోలీసుల దాడి



సారా బట్టీని ధ్వంసం చేస్తున్న పోలీసులు

కొత్తపల్లి: మండలంలోని పొన్నాడ శివారు కోనపాపపేట సమీపంలోని జీడిమామిడి తోటలో నిర్వహిస్తున్న సారా బట్టీపై పిఠాపురం సీఐ శ్రీనివాస్, ఎస్ఐ స్వామినాయుడు కలిసి తమ సిబ్బందితో గురువారం దాడి చేశారు. సారా బట్టీ నిర్వహిస్తున్న వాసంశెట్టి సతీష్‌ను అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 100 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 500 లీటర్ల బెల్లం ఊటను, సారా బట్టీని ధ్వంసం చేసినట్టుగా పోలీసులు తెలిపారు.

తహసీల్దార్ కుమారి బదిలీ



తహసీల్దార్ కుమారిని సత్కరించిన రెవెన్యూ సిబ్బంది

సామర్లకోట: తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి సేవలు అభినందనీయమని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సామర్లకోటలో పని చేసిన ఎస్ఎల్‌వీ కుమారి ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆమె రిలీవ్ కావడంతో సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆమె సేవలు పలువురు కొనియాడారు. డీటీ ఆర్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్వేయర్ ఐఎస్‌వీఎస్ సుబ్రహ్మణ్యం, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ పవన్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని తహసీల్దార్‌ను ఘనంగా సత్కరించారు.

రైళ్లలో వెండర్లు అప్రమత్తంగా ఉండాలి



రైళ్లలో తినుబండారాలు విక్రయించే వెండర్లతో మాట్లాడుతున్న ఎస్సై లోవరాజు

సామర్లకోట: ప్రయాణికులకు తినుబండారాలు విక్రయించే సిబ్బంది అవాంఛనీయ సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని జీఆర్పీ ఎస్సై బి.లోవరాజు అన్నారు. గురువారం సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలో వివిధ రకాల తినుబండారాలు విక్రయించే వారితో రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ సూచనల మేరకు ఆయన సమావేశం నిర్వహించారు. రైళ్లపై రాళ్లు రువ్వడం, రైళ్లలో గంజాయి, మద్యం వంటి నిషేధిత వస్తువులు తీసుకు వెళుతున్న సంఘటనలు గమనిస్తే వెంటనే ఆయా రైల్వే స్టేషన్ల పరిధిలో సమాచారం ఇవ్వాలన్నారు.

సీఎం నిర్ణయం హర్షణీయం

- వయోపరిమితి పెంపుపై జేఎన్‌టీయూకే బోధనేతర సిబ్బందిలో ఆనందం
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటం వద్ద హర్షం వ్యక్తంచేస్తున్న వర్సిటీ బోధనేతర సిబ్బంది

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రాష్ట్రంలోని వర్సిటీల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుండి 62 ఏళ్లకు పెంచడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. వర్సిటీ ఆవరణలోని నాన్‌టీచింగ్ అసోసియేషన్ కార్యాలయంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. అధ్యాపకులతో సమానంగా వయోపరిమితి పెంచి తమ కుటుంబాల్లో ఆనందం నింపారని, ఆయనకు రుణపడి ఉంటామన్నారు. ప్రతి ఉద్యోగి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కలను నేరవేర్చారని ఉద్యోగులు పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో దాదాపు 95 మంది వరకూ ఈ విధానంతో లబ్ధి చేకూరుతుందని నాన్‌టీచింగ్ అసోషియేషన్ అధ్యక్షుడు కంచి శ్రీను, కార్యదర్శి సత్తిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ నాగేశ్వరరావు, జేఆర్ జోగారావు, ఏఆర్ రమావతి, జేఎన్‌టీయూకే గెస్ట్ హౌస్ ఇన్‌చార్జ్ మూర్తి, పాండు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సేవ చేసే వారికి గుర్తింపు అభినందనీయం



కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న రోటరీ సెంట్రల్ క్లబ్ సభ్యులు

బోట్‌క్లబ్: సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి వారిని సత్కరించడం ఆనందంగా ఉందని కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. రోటరీ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురిని సత్కరించారు. డాక్టర్ కేఎస్ఎస్ రాజశేఖర్, ఎలిపే జెస్సీ డానియేల్, డాక్టర్ సీహెచ్‌సీఎస్‌వీవీ రమణమూర్తి, సీహెచ్ఎస్ మూర్తి, హేజీబు భానుమూర్తి, రెడ్డి వెంకటేశ్వరరావు, డాక్టర్ సీహెచ్ విజయ్‌కుమార్, షేక్ అమీనుల్లా, బి. సత్యవతి, హరి లోకేష్ శర్మ, రామ నరేష్‌లను క్లబ్ అధ్యక్షులు ఎం.విద్యాసాగర్, కార్యదర్శి ఎం.వెంకట్, వొకేషనల్ డైరెక్టర్ పి.వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులను అందజేశారు. అనంతరం క్లబ్ సభ్యులు కిరణ్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ గవర్నర్ వీరభద్రారెడ్డి బాబీ, క్లబ్ సభ్యులు బోడా ఆనందకుమార్, వాకచర్ల సూర్యం, వై.వెంకటేష్ పాల్గొన్నారు.